
నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 27 నవంబర్ 2024 | పేజీలు 8

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన అమెరికా పారిశ్రామిక వేత్తలు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపు మేరకు అమెరికాలోని ర్యాలై, నార్త్ కరోలినా, ప్రాంతాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు విమల్ కుమార్ కొలప్ప, సాయికిరణ్ కొల వెన్ను, ఉదయగిరి నియోజకవర్గం లో పెట్టుబడులు పెట్టేందుకు ఆది వారం నియోజకవర్గంలో విస్తృతం గా పర్యటించారు. ఈ నేపథ్యంలో మంగళవారం అమరావతిలోని మంత్రి నివాసంలోని క్యాంప్ కార్యాలయంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబును పారిశ్రామికవేత్తలు -మిగతా 2లో

### రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, విధులు

# చట్టాలే ప్రజలకు రక్షణ

**జిల్లా ఎస్పీ కృష్ణకాంత్**



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, విధులు, చట్టాలు మాత్రమే ప్రజలకు రక్షణ అని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కుని జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాల యంలో ఎస్పీ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రస్తావన చేస్తూ భారత రాజ్యాం గాన్ని 26, నవంబర్ 1949న రాజ్య సభ ఆమోదం తెలపడం జరిగిం దని, 26 జనవరి 1950 నుండి అమలులోకి వచ్చిందని, పోలీస్ అధికారులు, సిబ్బంది రాజ్యాంగబద్ధంగా నడవాల ని ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగానికి లోబడి ప్రతి ఒక్కరూ పనిచేస్తూ.. దేశాభివృద్ధిలో పాలుపంచుకో వాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్‌శాఖ పాత్ర ముఖ్యమైందన్నారు. పోలీసులు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో బాధ్య తాయుతమైన సేవలు అందించాల న్నారు. ప్రపంచంలో నే మన రాజ్యాంగం అతి పెద్దదని, భార తీయ జీవన గమ నాన్ని ప్రతి బింబి చే విలువైన సాధన మని, భారత రాజ్యాంగ అధికరణలు, సూత్రాలు, మార్గదర్శ కాలను అందరూ మరింతగా ప్రజలలోకి తీసుకెళ్ళి, భారతదేశంలో ప్రజాస్వామ్య ఫలాలు ప్రజలందరికీ చేరడానికి కృషి చేయాలని, రాజ్యాంగంలోని ప్రతి అక్షరం అందరికీ శిరోధార్యమని తెలిపారు. కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ మునిరాజ, స్పెషల్ బ్రాంచ్ సీఐ వెంకటేశ్వర్‌రావు, వెల్ఫేర్ ఆర్‌ఐ రాజారావు, పౌల్ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగంతోనే..

# ప్రపంచ దేశాల్లో ఖ్యాతి

**జాయింట్ కలెక్టర్ కార్తీక్**

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలబడిందంటే దానికి కార ణం భారత రాజ్యాంగమేనని, ప్రతిఒక్కరూ కూడా రాజ్యాంగ స్ఫూర్తితో దేశ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ పిలుపు నిచ్చారు. మంగళవారం ఉదయం నెల్లూరు కలెక్టరే ట్లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జాయిం ట్ కలెక్టర్ కార్తీక్ రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్య తను వివరించి, అధికారులతో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. భారతదేశ ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జీవించడానికి రాజ్యాంగం పీఠిక లో పేర్కొన్న అంశాలే ప్రధాన కారణమని చెప్పారు. ప్రపంచ రాజ్యాంగాల్లోనే అతిపెద్ద లిఖిత రాజ్యాం గం మనదేనన్నారు. మన రాజ్యాంగంలో పొందు పర్చబడిన అంశాల ఆధారంగా రాజ్యాంగపరంగా మనమంతా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాం తంగా జీవిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ దినోత్సవం -మిగతా 2లో



# కార్యకర్తల జోలికొస్తే సహించం!

- వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం
- సాకేష్ రెడ్డిని పరామర్శించిన వైసీపీ నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ నాయకుల చేతిలో దాడికి గురైన వైసీపీ యువజన విభాగం నాయకులు సాకేష్ రెడ్డిని మంగళవారం వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి పరా మర్శించి ధైర్యం చెప్పి తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా దాడికి సంబంధించిన వివరాలను వారు సాకేష్ రెడ్డిని అడిగి తెలుసు కున్నారు. సాకేష్ రెడ్డిపై జరిగిన దాడి హేయమైన చర్య అని జిల్లా అధ్య క్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదని, దీనిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయ పోరాటం చేస్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ నేతలు సాకేష్‌రెడ్డిని తీవ్రం గా కొట్టి విచక్షణా రహితంగా గాయపరచి హత్యాయత్నానికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా సాకేష్ రెడ్డిపై దాడి జరిగిందన్నారు. ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు జిల్లాలో ఇలాంటి దాడులు సరికాదన్నారు. అధికారం శాశ్వతం కాదన్న విషయా న్ని టీడీపీ నేతలు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. సాకేష్ రెడ్డిపై దాడి చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకునేంత వరకు వైసీపీ న్యాయ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. టీడీపీ ఇలాంటి దాడులను ప్రోత్స హిస్తే.. భవిష్యత్తులో ఆ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ -మిగతా 2లో

### చేనేత క్లస్టర్‌కు

# నిధులు మంజూరు చేయండి

- కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు విన్నవించిన ఎంపీ వేమిరెడ్డి
- క్లస్టర్ ఏర్పాటు ద్వారా 500 చేనేత కుటుంబాలకు మేలు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని కోవూరు నియోజకవర్గం లో ఉన్న పాటూరులో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరి రాజ్ సింగ్‌కు విన్నవిం చారు. మంగళవారం కేంద్ర మంత్రి ఛాంబర్ లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించా రు. అనంతరం పాటూ రులో క్లస్టర్ ఏర్పాటు -మిగతా 2లో



# క్షేత్రస్థాయిలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తా..

## త్వరలో బీజేపీ సంస్థాగత ఎన్నికలకు సర్వం సిద్ధం - సన్నపురెడ్డి సురేష్ రెడ్డి




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బీజేపీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్, బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. 6 జిల్లాలకు పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా తనకు పార్టీ బాధ్యతలు అప్పగించిందిన్నారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతంగా తయారు కానుందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అతిపెద్ద రాజకీయ పార్టీగా నేడు భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని, రాబోయే కాలంలో పార్టీని మరింత బలోపేతం చేసి ఒక పోలింగ్ బూత్‌కు ఇద్దరు క్రియాశీలక సభ్యులను నియమించి, క్షేత్రస్థాయిలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల తప్పుడు గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నేడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేపీ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుందని తెలియజేశారు. త్వరలోనే పార్టీలో సంస్థాగత ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీపారెడ్డి వంశీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్లా రాజేశ్వరి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్సీ పెంచలయ్య, నారాయణరెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రసాద్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్, నమామి గంగే కన్వీనర్ మిడతల రమేష్, ప్రధాన కార్యదర్శిలు యారాబోలు రాజేష్, గడ్డం విజయ్ కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అశోక్ నాయుడు, ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జి ముక్కు రాధాకృష్ణ గౌడ్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరికుమార్ గౌడ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హర్ష, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్, కుమార్, మదన్‌సాయి రెడ్డి, సుధీర్, సునీల్‌రెడ్డి, మంద శ్రీనివాస్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.


# విధుల్లో కార్మికులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోండి

**- కమిషనర్ సూర్యతేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** భారీ వర్షాల నేపథ్యంలో నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు వాతావరణానికి తగ్గ ట్టుగా తగిన రక్షణ చర్యలను తీసుకోవాలని కమిషనర్ సూర్య తేజ సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక పొదలకూరు రోడ్డు, డైకస్ రోడ్డు, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లోని మస్టర్ పాయింట్లను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులతో కమిషనర్ మాట్లాడుతూ.. కార్మికులంతా రెయిన్ కోట్లు, విజబుల్ జాకెట్లు ధరించి విధులు నిర్వహించాలని సూచించారు. పారిశుధ్య కార్మికులంతా తప్పనిసరిగా చేతి గ్లౌస్‌లను వినియోగించాలని, తగిన రక్షణ ఉపకరణాల సాయంతో పనుల్లో పాల్గొనాలని సూచించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో ఏవైనా సమస్యలుంటే ఆరోగ్య శాఖ అధికారి లేదా కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారం పొందాలని సూపర్వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులకు సూచించారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న టీ స్టాళ్లు, ఇతర దుకాణాలు తప్పనిసరిగా చెత్తబుట్టలను వాడుకలో ఉంచి, వినియోగదారులు అవి వాడేలా సూచికలు ఏర్పా టు చేయాలని దుకాణదారులను కమిషనర్ హెచ్చరించారు. అనంతరం మాగుంట లేఔట్, రామలింగాపురం, విజయ మహల్ గేట్ అండర్ బ్రిడ్జిలను పరిశీలించి అక్కడి వాటర్ పంపింగ్ మోటార్ల పనితీరును తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, శానిటేషన్ సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడు తూ.. మహనీయుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మహనీయునికి నివాళులర్పించామన్నారు. ప్రపంచంలోనే శక్తివంత మైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తి ఆదర్శనీయమని పేర్కొన్నారు. నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన రోజును పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవాన్ని పండుగలా జరుపుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని చెప్పారు. దేశంలో ఆర్థికంగా, సామాజికంగా సమానత్వం ఉండాలని భావించి మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లు అందించారన్నారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల వారిని రాజ్యాధికారం వైపు అడుగులు వేయించాలని సామాజిక న్యాయానికి పెద్ద పీట వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. గతంలో చంద్రబాబు, మహనీయుడు బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పుతామని మాటిచ్చి, మాటలతోనే సరిపెట్టారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి విజయవాడ నడిబొడ్డున స్వరాజ్ మైదానంలో "సామాజిక న్యాయ శిల్పం" 125 అడుగుల అతి భారీ విగ్రహాన్ని అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి, భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని చాటి చెప్పారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు మేమందరం కృషి చేస్తామన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన

### అమెరికా పారిశ్రామిక వేత్తలు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్

*(మొదటి పేజీ తరువాయి)*

విమల్‌కుమార్ కొలప్ప, సాయికిరణ్ కొలవెన్ను.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసి మెట్ట ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ బాబు మాట్లాడుతూ.. ఆగ్రో ఫామ్స్ ఏర్పాటుకు అన్ని విధాలా సహకరిస్తామని తెలియజేశారు.

## భారత రాజ్యాంగంతోనే ప్రపంచ దేశాల్లో ఖ్యాతి

*(మొదటి పేజీ తరువాయి)*

జరుపుకోవడం అవసరమని, అలాగే ప్రజలకు కూడా రాజ్యాంగం యొక్క విలువలు, ఔనత్యాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు రాజేంద్రప్రసాద్ వంటి ఎందరో మహనీయులు దేశ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం రూపొందించిన భారత రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లాస్థాయి అధికారుల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్వో ఉదయభాస్కర్, కలెక్టరేట్ పరిపాలనాధికారి విజయ్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల జోలికొస్తే సహించం !

*(మొదటి పేజీ తరువాయి)*

కార్పొరేటర్లు వేలూరి మహేష్, కరిముల్లా, నీలి రాఘవరావు, కామాక్షి దేవి, జయలక్ష్మి, సీనియర్ నాయకులు హంజా హుస్సేనీ, మల్లి నిర్మల, కోటేశ్వర రెడ్డి, మున్వర్, రఘు, మాబాషా, కిషన్, మహేష్, సందాని, శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత క్లస్టర్‌కు నిధులు మంజూరు చేయండి

*(మొదటి పేజీ తరువాయి)*

చేయాల్సిన ఆవశ్యకతను కేంద్ర మంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ కమీషనర్.. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం కింద 5 కొత్త స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలను చేనేత అభివృద్ధి కమిషనర్‌కు సమర్పించారని, అందులో పాటూరు కూడా ఒకటని వివరించారు. పాటూరులో గ్రామంలో 500 చేనేత కుటుంబాలు పూర్తిగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని ఎంపీ వేమిరెడ్డి అన్నారు. ఇక్కడ ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అంచనా వ్యయం రూ.76.320 లక్షలని పేర్కొన్నారు. పాటూరు స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్‌సీడీపీ) ప్రతిపాదనలు అంగీకరించి మొదటి విడత నిధుల మంజూరుకు సహకరించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆల్‌ఇండియా ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆత్మకూరు శాఖ అధ్యక్ష, కార్యదర్శులు టి.రమేష్, ఎస్.శ్యామ్‌ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆత్మకూరులోని ఎల్ఐసి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదికల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు మద్ధతుగా ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్ఐసి ఉద్యోగుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. రైతులకు పంటరుణాల బకాయిలను మాఫీ చేయాలని, విశాఖ ఉక్కు ప్రవేటీకరణను విరమించుకోవాలని, ప్రీపెయిడ్ స్మార్ట్ విద్యుత్ మీటర్ల ఏర్పాటును నిలుపుదల చేయాలని, 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కృష్ణపట్నం పోర్టులో మూసివేసిన కంటెయినర్ టెర్మినల్ పునరుద్ధరించాలని, ఉపాధి కోల్పయిన 10 వేల మందికి ఉద్యాగాలు కల్పించాలని, ఎల్ఐసి 3, 4 తరగతుల ఉద్యోగాల ప్రక్రియ వెంటనే చేపట్టాలని, ఎల్ఐసి పాలసీదారుల ప్రీమియంపై జిసిటిని పూర్తిగా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరి ఎం.రమాదేవి, ఉపాధ్యక్షుడు జి.సాయితేజ, నందగోపాల్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాల వ్యతిరేక విధానాలు వీడనాడాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను విధానాడాలని మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. మెట్ట ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలకు 250 రోజుల పనిదినాలు కల్పించడంతోపాటు దినసరి వేతనం రూ.800లు చెల్లించాలన్నారు. మెట్ట ప్రాంతమైన పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులు పూర్తి చేయడంతోపాటు సీతారాం సాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలన్నారు. దశాబ్దాల తరబడి పెండింగ్లో ఉన్న ఉదయగిరి బండగానిపల్లి ఘాట్లోడ్డు నిర్మించాలని ప్రజల కష్టాలు తీర్చాలన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా మెట్ట ప్రాంత ప్రజల తలరాతలు మారడం లేదన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర లభించేలా కేంద్ర ప్రభుత్వం చట్టం




తీసుకురావాలన్నారు. విద్యుత్ ట్రూఆఫ్ చార్జీలను ప్రభుత్వమే భరించి స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్కోడ్లను రద్దు చేయాలన్నారు. వారికి కనీస వేతనం రూ.28వేలు నిర్ణయించడంతోపాటు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దారు సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, సీపీఎం, సీఐటీయూ నాయకులు కోడె రమణయ్య, రజియా, గడ్డం నాగేశ్వరరావు, నాయబ్, మస్తాన్రెడ్డి, రైతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సీతారామపురంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ శ్రీహరి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీహరి మాట్లాడుతూ.. నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజని, 2015 నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రభుత్వం తీర్మానిస్తూ గజిట్ రూపంలో ప్రచురించడం జరిగిందని గుర్తు చేశారు. అప్పటి నుండి నవంబర్ 26నభారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చబడిన అంశాల ఆధారంగా రాజ్యాంగ పరంగా మనమంతా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం అవసరం. అలాగే విద్యార్థులలో కూడా రాజ్యాంగం యొక్క విలువలు, రాజ్యాంగం యొక్క ఔనత్యాన్ని తెలియ జేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగం యొక్క విధులు విధానాల పై వ్యాసరచన వాకృత పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు, అధ్యాపకేతార సిబ్బంది పాల్గున్నారు.

# వాకర్స్ రోడ్డులో మద్యం షాపును తొలగించండి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** గత 22 రోజులుగా వాకర్స్ రోడ్డులోని మద్యం షాపును ఎత్తివేయాలని నిరవధిక దీక్షకు మద్దతుగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా ఇన్‌చార్జ్ అడ్వకేట్ కే.సంజయ్ కుమార్, అడ్వకేట్ సుదీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. స్థానికులు, మహిళలు నిర్వహిస్తున్న దీక్షకు మద్దతుగా కాంగ్రెస పార్టీ డీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి పిలుపుమేరకు ప్రతిరోజు దీక్షకు సంఘీభావం ప్రకటించడం జరుగుతుందని, ప్రభుత్వం నూతన మద్యం పాలసీ తీసుకొచ్చి జనావాస, రద్దీ, మసీదులు దేవాలయాలు, మదర్సాలు ఉండే ప్రాంతంల్లో గృహాల మధ్యలో మద్యం షాపునకు లైసెన్స్ ఇచ్చారని అవి వెంటనే ఎత్తివేయమని, అనేక ప్రజా సంఘాలు కోరిన ప్రభుత్వం, అధికారులు చోద్యం చూస్తున్నారని తెలియజేశారు. ఈ మద్యం షాపు వల్ల విద్యార్థులు మహిళలు తీవ్ర ఒత్తిడికి మనస్థాపానికి గురై,శాంతియుత పద్ధతిలో వర్షం లెక్కచేయక నిరసన తెలియజేస్తునరని వారికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఎట్టి పరిస్థితుల్లో మద్యం షాపును వాకర్స్ రోడ్డులో తీసివేయాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సుధీర్ మాట్లాడుతూ.. మద్యం షాపు ఎత్తివేయని పక్షంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, స్వయంగా ఆమె నిరసన దీక్షలో పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇర్ఫాన్, హుస్సేన్ భాష, అజారుద్దీన్, దాసు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేటలోని ఎంపీడీవో కార్యాలయంలో ఠాగూర్ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసన్నకుమారి సిబ్బందితో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెండెంట్ రేణుక హౌసింగ్ ఈఈ, డిఈ, ఏఈ వివేక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఠాగూర్ పాఠశాలలో కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి డైరెక్టర్ కే.దొరసారెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అందజేసి అభినందించారు. అనంతరం భారత రాజ్యాంగం ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు వివరించారు. ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో భారత రాజ్యాంగం అత్యంత పెద్దదని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలపై అవగాహన



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం రామచంద్రపురం గ్రామంలోని గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు శిశు సంక్షేమ సాధికారత ప్రాజెక్టు డైరెక్టర్ సుజనా సూచనలతో సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత మరియు బాలల అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో, బ్యాడ్,గుడ్ టచ్, బాల్య వివాహాలపై, అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సోషల్ కౌన్సిలర్ కమల మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి బాలికలకు వివరించడం జరిగిందన్నారు. బాల్యవివాహాలు చేసుకుంటే బాలికలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. బాలికలు ప్రేమ మోజులో పడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గీత, ఫ్యాకల్టీ స్టాఫ్ సుజాత, జ్యోతి, పారా లీగల్ ప్రశాంతి, కేస్ వర్కర్ సాధన, ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల, అంగన్వాడి కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో పిల్లలకు కార్పెట్స్ పంపిణీ



**కలువాయి, మేజర్‌న్యూస్ :** కలువాయి పంచాయతీలో ప్రభుత్వ బాలికల, బాలుర వసత గృహాల్లో ఎన్డీఏ నాయకులు పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ చల్లా రఘురామిరెడ్డి, బిజెపి నాయకులు గండి పెంచలయ్య ఆధ్వర్యంలో పిల్లలకు కార్పెట్ల పంపిణీ అనంతరం మాట్లాడుతూ వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ ఆదేశాల మేరకు శీతాకాలం వర్షాకాలం సందర్భంగా పంపిణీ చేస్తున్నవని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు, వార్డన్లు పాల్గొన్నారు.

# అమరావతి స్కూల్లో రాజ్యాంగ దినోత్సవం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ కె.సురేష్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించి, అంబేద్కర్ ఆశయాలైన స్వేచ్ఛ సమానత్వం, రాజ్యాంగ రచన ద్వారా ఈ దేశ మూలవాసులకు నిరాకరించిన హక్కులను అంబేద్కర్ ఆలు పరుగని పోరాటంతో ప్రతి ఒక్కరికి సమానంగా అందించి దళిత, బహుజనులతో ఆత్మగౌరవం నింపిన రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ స్మరించుకోవడమైనది. రాజ్యాంగ రూప శిల్పి చరిత్ర, రాజ్యాంగ పీఠక, రాజ్యాంగ దినోత్సవ, సోషల్ డే ప్రాముఖ్యతను పిల్లలకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వీఎస్‌యూలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో రాజనీతి, ప్రభుత్వ పాలనా విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివాస్) నవంబర్ 26, 2024న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజ్యాంగ విధానం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి అంశాలపై అవగాహన కల్పించడం తోపాటు, రాజ్యాంగం పౌరులకు అందించిన హక్కులు, విధులను విద్యార్థులకు, ప్రజలకు వివరించే విధంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనతరం ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ విశిష్టతను ప్రస్తావిస్తూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దూరదృష్టి, దేశ పరిపాలన వ్యవస్థను శక్తివంతంగా నిర్మించిన కృషిని కొనియాడారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి ప్రామాణికం, దేశవ్యాప్త సమానత్వానికి మౌలికం" అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి దగ్గర రాజ్యాంగ పుస్తకం ఉండాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమానత్వం, గౌరవం ఉండాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి విశ్వవిద్యాలయ ఉపకులపతి రిజిస్ట్రార్ రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ప్రతి పౌరుని గర్వకారణమని చెప్పారు. రాజ్యాంగం పౌరులకు హక్కులు, బాధ్యతలను సమతులంగా కలిపిందని వివరించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగమని వివరించారు. విద్యార్థులు కూడా చురుకైన భాగస్వామ్యం ద్వారా రాజ్యాంగంపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ శంకర్ అల్లం, అధ్యాపకులు డాక్టర్ బి.ప్రభాకర్ రావు, డాక్టర్ వి.గోవింద్, డాక్టర్ జి.సునీల్ కుమార్, డాక్టర్ ఎం.ఒబులపతి తదితరులు పాల్గొన్నారు.




# 29 నుండి ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్‌పో

## రాష్ట్ర చాంబర్ ఆఫ్ వైస్ ప్రెసిడెంట్ సతీష్ వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్‌పో 2024'ని నిర్వహిస్తున్నట్లు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఒమ్మిన సతీష్ తెలిపారు. మంగళవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ బంధ్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎక్స్‌పో నవంబర్ 29వ తేదీ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరుగుతుందన్నారు. ఎక్స్‌పో ప్రారంభానికి ముఖ్యఅతిథులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డిసెంబర్ 1వ తేదీన జరిగే వేడుకలకు హాజరవుతారు. వివిధ శాఖలకు సంబంధించిన మంత్రులు, ప్రధాన కార్యదర్శులు కూడా పాల్గొంటారు. బిజినెస్ ఎక్స్‌పో యొక్క ఉద్దేశ్యం దాని ప్రత్యేక బహుళ-రంగాల ప్రాతినిధ్యం ఎక్స్‌పోకు విశేష స్పందన లభిస్తుంది అన్నారు. ఈ సెమినార్లో ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు నెక్సజెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సబిబ కుమార్ పంప్స్, ఏం గ్రీన్ అమ్మోనియా ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ఎల్‌వి గ్రూప్, కృష్ణ మిల్క్ యూనియన్, శ్రీ సిటీ, కాంటినెంటల్ కాఫీ 10-12 ఈ ఈవెంట్‌కు మద్దతునిచ్చేందుకు, స్పాన్సర్ చేయడానికి ముందుకొచ్చాయ న్నారు. ఇతర 12 ప్రముఖ సంస్థలు బిజినెస్ ఎక్స్ పోకు తమ మద్దతును అందించాయన్నారు. ఎక్స్‌పో 30కి పైగా స్టాళ్లతో పాటు షెడ్యూల్ చేయబడింది. వినూత్న స్థానిక ఉత్పత్తులను హైలైట్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ యొక్క అవకా శాలు ప్రదర్శించడం ఎక్స్‌పో యొక్క లక్ష్యం అన్నారు. ఎక్స్‌పో జరిగే 3 రోజులూ సెమినార్లు నిర్వహిస్తున్నామని, ఈ సెమినార్లు వివిధ రంగాలలో లోతైన చర్చలు, విజ్ఞానాన్ని పంచుకోవడం కోసం నిర్వహించబడుతుం దన్నారు. ఈ సమావేశంలో కొండ శేఖర్ రెడ్డి, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులు అపరిచిత కాల్స్ పట్ల అప్రమత్తం అవసరం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** జాగ్రత్తగా లేకుంటే జేబుకు చిల్లి పడుతుందని, గ్రామీణులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు కర్ణం రవీంద్ర బాబు, ట్రీస్ స్వచ్ఛంద సేవ సంస్థ సెక్రటరీ షేక్ అహ్మద్ కోరారు. మండలంలోని నేదురుపల్లి హరిజన వాడలో ఆర్బీఐ వారి సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ బ్యాంకు ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యత - సైబర్ మోసాలపై అప్రమత్త పై అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంక్ సేవలు, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రకాల బ్యాంకు పథకాలు, సేవలపై సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ప్రదర్శించిన గోడపత్రికలు చూపరులను ఆకొట్టుకున్నాయి. సంస్థ రిసోర్స్ పర్సన్స్ కె.వెంకటేశ్వర్లు, ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ పొదుపు అవసరం, సైబర్ నేరాలపై బ్యాంక్ ప్రతినిధులమంటూ అపరిచితుల నుంచి వచ్చే మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ, డెబిట్ కార్డుల పిన్, సీవీవీ వంటి నంబర్లు ఇతరులకు చెప్పవద్దన్నారు. అలాంటి గోప్యతా వివరాలను బ్యాంకులు అడగవని గుర్తించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాతాదారులకు అందిస్తున్న ప్రత్యేక పథకాలు, సేవలను ఖాతాదారులకు వివరించారు. వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలను ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. నగదు రహిత లావాదేవీలు నిర్వహించడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదుల వ్యవస్థను ఉపయోగించుకొని సత్వర సక్రమ ఆర్థిక సేవలను పొందాలన్నారు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మెన్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారులు, స్థానికులు పాల్గొన్నారు.




# రాజుపాలెంలో 104 వైద్య సేవలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని రాజుపాలెం గ్రామంలో మంగళవారం ప్రాథమిక పాఠశాల నందు మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు గోపీనాథ్ ఆధ్వర్యంలో 104 వాహనం ద్వారా వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యకరమైన అలవాట్లు, పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. నివాసాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రతగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నివాసాల్లో ఉండేటటువంటి నీటిని ఎప్పటికప్పుడు వాడుకోవాలని, నిల్వ ఉంచరాదని తెలియజేశారు. నీటిని నిల్వ ఉంచడంతో పలు రకాల క్రిమి కీటకాలు తయారై వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సహాయకులు నాగిరెడ్డి, ఏఎన్ఎం వేళాంగిణి, ఆశా కార్యకర్తలు ఉమారాణి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వింజమూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ బిడి దీనదయాళ్ అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజుని, 2015 నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రభుత్వం తీర్మానిస్తూ గజిట్ రూపంలో ప్రచురించడం జరిగిందని గుర్తు చేశారు. అప్పటి నుండి నవంబర్ 26నభారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చబడిన అంశాల ఆధారంగా రాజ్యాంగ పరంగా మనమంతా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం అవసరం. అలాగే విద్యార్థులలో కూడా రాజ్యాంగం యొక్క విలువలు, రాజ్యాంగం యొక్క ఔనత్యాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పలు ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంజీఆర్ ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ గోపికృష్ణ మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్.నారాయణస్వామి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కిరణ్, తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలు, సచివాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# జనసేన ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు. రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ 1 ట్రిలియన్ డాలర్లకు చేరేలా పవన్ కళ్యాణ్, చంద్రబాబు ప్రణాళికలు ఈ సందర్భంగా జనసేనపార్టీ నాయకుడు కిషోర్ గునుకులలి మాట్లాడుతూ.. భారతదేశం రాజ్యాంగాన్ని స్వీకరించి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వీఆర్సీ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించి 75వ రాజ్యాంగ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపింది. అందుకే నవంబర్ 26న ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేసి, భారత రాజ్యాంగాన్ని రూపొందించి, అందరికీ ప్రేరణగా నిలిచారని వారు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి పాఠశాల, కళాశాలలో ఏడాది పొడవునా రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం జరపాలని సూచించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రాచుర్యంలోకి తేవడం ద్వారా ప్రజలకు స్ఫూర్తిని



అందించాలని కోరారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వాన్ని అందించేలా రూపొందించబడింది. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ప్రజలకు రక్షణ కవచంగా పనిచేస్తున్నాయని, జీవిత హక్కు, స్వేచ్ఛ, న్యాయం అందరికీ సమానంగా లభించేలా అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిందని గుర్తు చేశారు. ఆర్టికల్ 370ని రద్దుచేసి దేశవ్యాప్తంగా ఒకే రాజ్యాంగాన్ని అమలు చేసిన ప్రధానమంత్రి మోడీ కృషిని ప్రశంసించారు. దశాబ్ద కాలంలోనే భారత ఆర్థిక వ్యవస్థను 11వ స్థానం నుండి 5వ స్థానానికి చేర్చిన మోడీ నాయకత్వం ప్రశంసనీయమని, రానున్న సంవత్సరాల్లో భారత్ ప్రపంచంలోని 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతుందని తెలిపారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతోందని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ 1 ట్రిలియన్ డాలర్లకు చేరేలా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రణాళికలు కొనసాగుతున్నాయని, విజన్ 2047లో భాగంగా రాష్ట్రం 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరే దిశగా కృషి జరుగుతోందని వివరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు సాగుతుందని, అందులో ప్రతి ఒక్కరు తోడ్పడాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, అభివృద్ధి ఫలాలు ప్రతీ వర్గానికి చేరేలా జనసేన పార్టీ నిరంతరం శ్రమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని, రాజ్యాంగ గొప్పతనాన్ని చర్చించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి కార్యకర్తకు, నాయకత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

## - కమిషనర్ సూర్య తేజ




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల నిర్వాహకులు నెల్లూరు నగరపాలక సంస్థ సూచించిన అన్ని నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల నిర్వాహకులకు వ్యర్థాల సేకరణ, రవాణా, విడుదలకు అనుమతులను మంజూరు చేస్తూ లైసెన్సులను కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం అందించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల ద్వారా సేకరించిన వ్యర్థాలను స్థానిక అల్లీపురం, హరనాథ పురం, వెంకటేశ్వరపురం ప్రాంతాలలోని మురుగు నీటి శుద్ధి కేంద్రాలలో మాత్రమే విడుదల చేయాలని ఆదేశించారు. ఆరుబయట పంట కాలువలు, నిర్జన ప్రదేశాలు, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలను విడుదల చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ అవసరమైన పౌరులు 14420 నెంబర్‌కు ఫోన్‌చేసి వాహనాన్ని ముందుగా బుక్ చేసుకోవాలని కమిషనర్ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈలు రహంతు జానీ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఎంపీని ఆదర్శంగా తీసుకొని కాలువలు పూడికతీత

**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని బొబ్బర కాలవను మొదటి కారు పంట పొలాలకు నీరుపారక రైతుల సొంత నిధులతో జెసిబి పెట్టి 20 సంవత్సరాలుగా పూడిక తీయినటువంటి ఈ కాలవను రైతులందరూ ఏకమై ఈ కాలువను పూడిక తీయడం జరిగిందని, ఈ ఇరిగేషన్ కాలువను ఇరిగేషన్ అధికారులు 20 సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోలేదని గ్రామంలో ఉన్నటువంటి డ్రైనేజీ ఈ ఇరిగేషన్ కాలువ వదలడం వల్ల కాలువను తీసేవారు లేక కాలువలో దిగలేకనాన్న ఇబ్బందులకు గురైనామని ఇరిగేషన్ అధికారులు చొరవ తీసుకొని ఈ డ్రైనేజీని కాలువలో కలపకుండా చూడాలని రైతులు వాపోతున్నారు. కాలువ చుట్టుపక్కల నివాసాలు ఉన్నందువల్ల కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి రైతుల పట్ల సానుభూతి చూపి ఈ




కాలువకు రీవిట్మెంట్ కట్టించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందిపాటి రమణారెడ్డి, బత్తిన రాఘవరెడ్డి, వేమిరెడ్డి శేషు రెడ్డి, బత్తిని బాబుల్ రెడ్డి, వంగల్లు దయాకర్, పొన్నూరు చంద్ర, తిరకాల శీనయ్య, దొడ్ల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ప్లాంట్ నాశనం చేసే కుట్ర




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** విశాఖ ఉక్కు ప్లాంట్‌ను పూర్తిగా దివాలా తీయించేందుకు ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పారిశ్రామికవేత్త నవీన్ మిట్టల్ అనకాపల్లిలో స్టీల్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారని ప్రకటించారని, పక్కనే ఉన్న విశాఖ ఉక్కు ప్లాంట్లు కాపాడుకోకుండా అనకాపల్లిలో పెట్టి ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. నవీన్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలనుకుంటే రాయలసీమ లేదా నెల్లూరు ప్రకాశం జిల్లాల సరిహద్దులో ఏర్పాటు చేయాలని సూచించారు. అలా కాకుండా విశాఖ స్టీల్ ప్లాంట్ దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.

## సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సీతారాంపురం పరిధిలోని రజక కాలనీలో రూ.10లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు పనులు ప్రారంభమయ్యాయని మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ తెలిపారు. సుమారు 20 సంవత్సరాల నుంచి ఈ కాలనీలో మట్టి రోడ్లు ఉన్నాయని, దీని గుర్తించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారంలో హామీ మేరకు ప్రస్తుతం కాలనీలో మూడు సిమెంట్ రోడ్లు మంజూరు చేయించారని ఆయన ఆదేశానుసారం సిమెంట్ రోడ్లు వేయిస్తున్నామని తెలిపారు. కొత్తగా సిమెంట్ రోడ్లు వేయిస్తుండడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మర్రిపాడులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా మంగళవారం మర్రిపాడు మండలంలోని అన్ని పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి వారిని స్మరించుకున్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. పటిష్టమైన రాజ్యాంగ పునాదులపై నిర్మింపబడ్డ మన దేశం బలమైన ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మండల పరిధిలోని చుంచులూరు ఉన్నత పాఠశాల నందు భారత రాజ్యాంగంపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఎంతగానో ఆకట్టుకుంది.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండలంలోని తహసిల్దార్ కార్యాలయం నందు ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ.. రచించిన రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జల జీవన్ మిషన్ అక్రమాలపై విచారణ

- సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి
- రెవెన్యూ సమస్యలను పరిష్కరించండి



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** లింగసముద్రం మండలం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారులు ప్రజల సమస్యలను, ముఖ్యంగా మండలంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గత వైసిపి ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు ఈ మండలంలో జల జీవన్ మిషన్ కార్యక్రమంలో అనేక అక్రమాలు జరిగాయని వాటిపై విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని వారు తిన్న అవినీతి సొమ్మును తిరిగి ప్రభుత్వానికి జమ చేసేలా చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మండలంలో గత ప్రభుత్వంలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని ముఖ్యంగా అసైన్మెంట్ భూములలో అవకతవకలు జరిగాయని అసైన్మెంట్ భూములను వైసీపీ నాయకులు ఆక్రమించుకున్నారని వాటిపై తిరిగి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత 2014-19 తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా చేశారని కానీ గత వైసిపి ప్రభుత్వంలో చేసిన పనులకు ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా చెల్లించాలని వైసీపీ నాయకులు అధికారులు బెదిరించడం సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామస్థాయిలో తీసుకున్న తీర్మానాలతో 15 కోట్ల రూపాయలతో నూతన సీసీ రోడ్ల పనులు మంజూరు చేశారని రాబోయే రోజుల్లో అన్ని పంచాయతీల్లో సీసీ రోడ్లు వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా చూస్తారని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని వృద్ధులకు పెన్షన్ల పెంపు, శాశ్వత వికలాంగులకు 15000 రూపాయలు, మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్, దీపం పథకం వంటి ఎన్నో పథకాలను అమలు చేశారని తెలిపారు. రాళ్లపాడు ఆయకట్టు రైతుల వరి పంటకు నీరు అందించే బాధ్యతను ఒక రైతు బిడ్డగా నేను తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యేని విశ్వనాధపురం గ్రామ సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, నాయకులు సోంపల్లి మనోహర్, రాజవరపు మాలకొండయ్య శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కట్టా శ్రీనివాసరావు ఎమ్మార్వో శ్రీనివాసులు, ఇతర మండల అధికారులు తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి
- ఉలవపాడు హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** ఉలవపాడు మండలం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చే అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను సూచించారు. అధికారులతో మండల స్థాయి, పంచాయతీల్లో ఉన్న నిధుల వివరాల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, త్రాగునీటి నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మొదలు పెట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చూడాలని చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన చోట నూతన సిసి రోడ్లు, కాలువలు, స్మశానవాటికల అభివృద్ధికి అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పంచాయతీలో ఉన్న ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సొంత స్థలం కలిగి ఇల్లు లేని ప్రజలు పీఎంఏవై స్కీం ద్వారా మీయొక్క గ్రామ సచివాలయం నందు పేరు నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. అనంతరం మండల కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఉలవపాడు సీహెచ్‌సీ హాస్పిటల్‌లో ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు కాలం కావున ప్రజలకు ఎటువంటి అసౌకర్యము లేకుండా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, తహసిల్దార్ లావణ్య ఉలవపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు బిజెపి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైస్సార్సీపీ నగర నియోజకవర్గ కార్యాలయంలో భారతదేశ రాజ్యాంగం రూపొందించబడి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతజాతి నిర్మాణానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గ ప్రజలకు అన్ని విధాల న్యాయం చేసే విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. జాతి నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేద్దామని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో కార్పొరేటర్లు వేలూరు ఉమా మహేష్, నీలి రాఘవరావు, కామాక్షి దేవి, జయలక్ష్మి, వైసీపీ నాయకులు మాబాషా, జలీల్, మహేష్, సందాని, పెంచలయ్య, శేష సాయి, రవూఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని పంచాయతి అధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జగదీష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిబ్బంది కూడా ఉన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పంచాయతీ కార్యదర్శి మాట్లాడారు. భారత రాజ్యాంగం విలువలు తెలుసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా పని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 75వ భారత రాజ్యాంగ దినోత్సవం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలోని కంటేపల్లి గ్రామం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా వేడుక నిర్వహించారు. సర్వసత్యక సామ్యవాద లౌకిక దేశంగా భారతదేశం 1947 స్వతంత్రం వచ్చిన తర్వాత భారత దేశంలో పరిపాలన కొనసాగించడం కోసం కుల మత వర్గ లేకుండా సమానత్వాన్ని నెలకొల్పే విధంగా ఆనాటి బాబా సాహెబ్ అంబేద్కర్ గారి నేతృత్వంలో భారత రాజ్యాంగాన్ని నిర్మించి భారత దేశ పరిపాలన ప్రజల యొక్క హక్కులు విధులు విధానాలు అనేక అంశాలను పొందుపరిచి దేశాభివృద్ధికి అట్టడుగున ఉన్న పేద బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపే విధంగా దేశం యొక్క రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగింది దేశ పరిపాలన నేడు రాజ్యాంగాన్ని అనుసరించి భారతదేశ పరిపాలన 75 సంవత్సరాల నుంచి కొనసాగుతా ఉండడం ఎంతో శుభ పరిణామమన్నారు. నేడు కుటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యం పరిరక్షణలో భాగంగా ప్రజలకి అన్ని విధాల వారి యొక్క హక్కులను విధులను గౌరవిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుంది అని బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. కార్యక్రమంలో జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, ఆస్తోటి రవి కుమార్, సండి రమేష్, ఆస్తోటి నాగరాజు, సందూరి శ్రీహరి, డబ్బుగుంట సుధాకర్, కూనిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ మోసాలపై జాగ్రత్త వహించండి




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు జెడ్పి ఉన్నత బాలుర హైస్కూల్లో ఉపాధ్యాయులకు సైబర్ నేరగాళ్ల పట్ల ఎలా జాగ్రత్త వహించాలో ఎస్‌బీఐ మేనేజర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం డిజిటల్ యుగంలో ఉన్న మనము సైబర్ నేరగాళ్లు మాయలో పడి మోసాలకి గురి అవుతున్నారనీ, అప్రమత్తత లేకుంటే మీ ఖాతాలో నుండి నగదు మాయం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరగాల్లో పలు రకాలుగా మీ ఫోన్లకు మెసేజ్లు పంపడం జరుగుతుందని, వాటిని అనవసరంగా క్లిక్ చేయడం మీ పర్సనల్ డేటా మొత్తం సైబర్ నేరగాళ్లకు అందుతాయని తద్వారా మీ ఖాతాలోనే నగదు మాయమయ్యే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. పలు రకాల యాప్‌లు సోషల్ మీడియాలో వస్తున్న మెసేజ్లతో జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ మధు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు గ్రామపంచాయతీ నందు వాణిశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆన్వర్ హుస్సేన్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు స్నేహితులు సుధాకర్, మేషక్, బోధన బోధనేతర సిబ్బంది సమక్షంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామ్యాన్ని నడుపుతున్న దేశాముగా నిలువుటకు కారణం మరియు ఒక దిక్సూచి మన భారత రాజ్యాంగం అని పేర్కొన్నారు. అలాంటి మన గొప్ప రాజ్యాంగం రచించి జాతికి అంకితం ఇచ్చిన గొప్ప రోజు ఈ రోజు అని తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం మన రాజ్యాంగ గొప్పదనం గురించి 2015 నుండి ఈ రోజుని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది. వివిధ కులాల మతాల సంస్కృతుల ప్రాంతాల భారతీయులు ఒక చెట్టుకింద ఇలా స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే అది ఖచ్చితంగా రాజ్యాంగ గొప్పదనమే ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం ఈ రాజ్యాంగాన్ని ఒక శక్తివంతమైన ఆయుధంగా మలచి అంబేద్కర్ కోట్లాది ప్రజలకి అందించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం ఇందులో డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ పాత్ర ఎప్పటికి మరువలేనది మన రాజ్యాంగంలో స్వేచ్ఛా సమానత్వం స్వాతంత్ర్యాలని పొందుపరచారు. అవే కాకుండా ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ఎప్పటికీ జాతి అభివృద్ధికి సోపానాలే. ప్రపంచంలో అత్యంత విశిష్ట స్థానాన్ని సంపాదించిన మన రాజ్యాంగాన్ని గుర్తు చేసుకోవడానికి, 75 సంవత్సరములు పూర్చి చేసుకున్న సందర్భంగా నేడు మనమందరం కలసి జరుపుకుంటున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది తెలియజేశారు అనంతరం చిన్నపిల్లలు వేషధారణ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎంపీ వేమిరెడ్డి కృషి

- నెల్లూరు మెడికల్ కాలేజీలో పీజీ సీట్ల కేటాయింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న మెడికల్ కళాశాల యాజమాన్యం
- ధన్యవాదాలు తెలియజేసిన విద్యార్థులు తల్లిదండ్రులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషి ఫలించింది. జిల్లాకు ఎంతో ప్రతిష్టాత్మకమైన నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జనరల్ సర్జరీ విభాగాల్లో పోస్టు గ్రాడ్యుయేషన్‌కు సంబంధించి 5 కొత్త సీట్లు కేటాయిస్తూ కేంద్ర వైద్యారోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు నెల్లూరు మెడికల్ కళాశాలకు సమాచారం అందించింది. నెల్లూరు మెడికల్ కళాశాలలో 2024-25 సంవత్సరానికి సంబంధించి కాలేజీలో ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీకి సంబంధించి పీజీ సీట్లు కేటాయించాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆగస్టు 29వ తేదీన నేషనల్ మెడికల్ కమిషన్ ఛైర్మన్ బిఎన్ గంగాధర్‌ని ఢిల్లీలో కలిసి వివరించారు. అదేవిధంగా కేంద్రమంత్రి కలిసి పీజీ సీట్ల కేటాయింపుపై చర్చించారు. అందులో భాగంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషి మేరకు ఆసుపత్రిలో పర్యటించిన ఎన్ఎంసీ సభ్యులు కళాశాలలో పరిశీలించి సీట్ల కేటాయింపు చేపట్టారు. జనరల్ సర్జరీకి సంబంధించి 5 సీట్లను కేటాయించింది. సీట్ల కేటాయించడం ద్వారా యువ డాక్టర్లకు సీట్లు అందుబాటులోకి వచ్చి పేదలకు మంచి వైద్యం అందనుంది. ఈ నేపథ్యంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగరాజమన్నార్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.సిద్ధా నాయక్, డిప్యూటీ సూపరింటెండెంట్స్ డా.మస్తాన్ భాష, డా.నరేంద్ర, ఇతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం చేస్తున్నారు. సీట్లు సాధించడంలో ప్రత్యేక కృషి చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా వైద్యశాల, మెడికల్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీని కొనియాడుతున్నారు.

# కార్మిక, రైతు డిమాండ్లు ఆమోదించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కార్మికులు, రైతులకు సంబందించిన న్యాయమైన డిమాండ్లపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాలని, సమస్యలు పరిష్కరించాలని సిఐటియు, ఇతర వివిద ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్‌మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదికల ఆధ్వర్యంలో దేశ వ్యాపిత పిలుపులో బాగంగా ఆత్మకూరులో



మంగళవారం పెద్దఎత్తున ర్యాలీ, ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మున్సిపల్ బస్టాండు వద్ద నుండి జెఆర్‌పేట, బిఎస్ఆర్.సెంటర్, సోమశిలరోడ్డుసెంటర్, ఎల్ఆర్‌పల్లిలమీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ బ్యానర్లచేతబూని ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట నాయకులు ప్రసంగించారు. సిపిఎం, సిఐటియు, కౌలురైతుసంఘం, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఆర్టీసీ స్టాఫ్‌అండ్‌వర్కర్స్‌ఫెడరేషన్, డివైఎఫ్ఐ, ఐద్వా తదితర సంఘాల నాయకులు ధర్నానుద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఆర్డీవో బి.పావనికి వినతిపత్రం సమర్పించారు. సిఐటియు జిల్లా నాయకుడు జి.వి. శివప్రసాద్, సిపిఎం, వివిద సంఘాల నాయకులు కె.,డేవిడ్‌రాజు, లక్ష్మీపతి, నాగయ్య తదితరులు ప్రసంగిస్తూ అత్యధిక ప్రజానీకం వ్యవసాయం జీవనాదారంగా ఉండగా వ్యవసాయరంగంలో ఉత్పత్తిలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కీలకంగా ఉన్నారని, కేంద్రప్రభుత్వం కొత్తచట్టాలను తెచ్చి వారి ప్రయోజనాలను దెబ్బతీస్తుందని విమర్శించారు. సంయుక్తకిసాన్‌మోర్చా, కార్మికసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నవంబరు26 భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశ వ్యాపిత పిలుపులో భాగంగా ప్రజా ఉద్యమం నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు డాక్టర్ స్వామినాధన్ కమిటీ శిఫార్సుల మేరకు సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50శాతం కలిపి పండిన పంటలకు మద్ధతుధర చట్టం చేయాలని, రైతుల పంటరుణాల బకాయిలను మాఫీ చేయాలని, రైతుల ఆత్మహత్యల నివారణకై కేరళలాగా రైతురుణఉపశమనచట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. దశాబ్దాలపాటు సంఘటిత శక్తితో కార్మికులు సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికవ్యతిరేక, కార్పోరేట్ అనుకూలంగా తెచ్చిన 4లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు, రైతులు, పేదలు, మహిళలకు సంబంధించి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డెయిలీవేజ్, కంటింజెంట్ తదితర ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీసవేతనాలు అమలుచేయాలని, తదితర 24డిమాండ్లను వారు వివరిస్తూ అన్నింటినీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని వివిద సంఘాల ప్రతినిధులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరు హజరత్తయ్య, గంటా లక్ష్మీపతి, పి.రాధ, మహ్మదాలీ, గుల్జార్‌బేగమ్, షేక్ సంధాని, అన్వర్‌బాషా, లక్ష్మి, లక్ష్మమ్మ, పెద్దఎత్తున ఉద్యోగులు, కార్మికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**బోగోలు, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా మంగళవారం బోగోలు బజారు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండలం దళిత నాయకులు డాక్టర్ చంద్రశేఖర్, బత్తుల రవిచంద్ర, కుందుర్తి శ్రీనివాసులు, కట్టిపల్లి డాక్టర్ సింహాద్రి, ఎస్.మల్లి, బాబ్జి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగం దినోత్సవం 1949 నవంబర్ 26వ తేదీ జరుపుకుంటారని, స్వాతంత్రం అనంతరం ప్రభుత్వ ఏర్పాటు చేసిన రాజ్యాంగ ఏర్పాటు కమిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించిన రాజ్యాంగాన్ని ప్రభుత్వానికి అందజేసిన రోజుగా గుర్తుచేస్తూ బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కును ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి పౌరునికి ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం ధ్యేయంగా రచించిన రాజ్యాంగం ఆమోదించిన రోజును దేశంలో అందరూ ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు భవనంలో టీడీపీ కార్యాలయం ప్రారంభం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నూతన పార్లమెంట్ భవనంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం మంగళవారం ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలతో కలసి పాల్గొన్నారు. ఇప్పటివరకు పాత పార్లమెంట్ భవనంలో టీడీపీ కార్యాలయం ఉండేది. ఇటీవల నూతన పార్లమెంట్ భవనం నిర్మించిన నేపథ్యంలో టీడీపీ కార్యాలయాన్ని నూతన పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేశారు. ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యుత్ కార్యాలయంలో అంబేద్కర్‌కు ఘన నివాళి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యుత్ భవన్‌లో రాజ్యాంగ రూపకల్ప డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం 1949వ సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ సభ ద్వారా ఆమోదించడం జరిగిందని తెలిపారు. భారతదేశం యొక్క రాజ్యాంగం దేశం యొక్క పాలనను రూపొందించే పునాది అని తెలిపారు. భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా రాజ్యాంగం స్థాపించిందని తెలిపారు. రాజ్యాంగం ప్రాథమిక హక్కులను పరిరక్షిస్తుందని, సామాజిక, ఆర్థిక న్యాయాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వానికి మార్గ నిర్దేశం చేస్తుందని తెలిపారు. రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ టౌన్ ఏం.శ్రీధర్, అకౌంట్స్ ఆఫీసర్ ఏ.విజిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అల్తాఫ్ పర్సనల్ ఆఫీసర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లి, మురుగుళ్ళలో పొలంపిలుస్తోంది



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి, మండలంలోని మురుగుళ్ళలో మంగళవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ అతిథిగా హాజరై రైతులకు పంటసాగు, సస్యరక్షణ, ఎరువుల వినియోగం, నారుమళ్ళ యాజమాన్యం. జింక్‌లోప నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితరాలను గురించి వివరించారు. ఉద్యానవనాధికారి రాజశేఖర్ పండ్లతోటల పెంపకం గురించి రైతులకు వివరించారు. సబ్సిడి ద్వారా ఉన్న అవకాశాలను కూడా తెలిపారు. తుఫాన్‌హెచ్చరికలనేపద్యంలో వరి,శనగ సాగుచేసే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యవసాయాధికారి కిషోర్‌బాబు వివరించారు. అనంతరం పొలంలో వరినారుమళ్ళను పరిశీలించారు. ఈకార్యక్రమంలో విఏఏ సిహెచ్ స్వప్న, ఎంపిఇవో ఏ.ఇంద్రాణి, రైతులు పాల్గొన్నారు.

# రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం





నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకుంటూ, సమిష్టిగా కృషి చేస్తామని రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలియజేశారు. నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 26 డివిజన్లకు సంబంధించి అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై కార్పొరేషన్ కమీ షనర్ సూర్యతేజ, ఇతర అధికారులతో రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళ

▶ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

వారం జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో ఇంటి పన్నులను బలవంతంగా వసూలు చేయొద్దని సూచించారు. బకాయి దారులకు నిర్దేశిత సమయం కేటాయించి, వీలుంటే కంతుల పద్ధతిలో పన్నులు వసూలు చేయాలని సూచించారు. నెల్లూరు నగర కార్పొరేషన్‌లో మునిసిపల్ యాక్ట్ అమలులో ఉండేలా అన్ని విభాగాల అధికారులు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆరోగ్య శాఖ ద్వారా జనన మరణ ధ్రువీకరణ పత్రాలను వేగవంతంగా ఇవ్వాలని కోరారు. రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులతో మానవత్వంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే తెలియజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 26 డివిజన్లలో 1260 వీధి లైట్ల అవసరముందని, అన్ని ప్రాంతాల్లో త్వరగా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కార్పొరేషన్ విలీన గ్రామాలలో పందులు, కోతుల సమస్య అధికంగా ఉందని, త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. నెల్లూరు రూరల్‌కు సంబంధించి అభివృద్ధి పనులపై, ప్రజా సమస్యలపై నెలకు ఒకసారి సమీక్ష నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# కార్యకర్తకు అండగా టీడీపీ ప్రభుత్వం : ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్ : కందుకూరు పట్టణం 3వ వార్డుకు చెందిన కందుకూరి బాలమణికంఠ ఇటీవల ఉప్పు చెరువు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. కందుకూరు ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన బాల మణికంఠ తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త. గతంలో పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకున్నాడు. కానీ దురదృష్టవశాత్తు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు సభ్యత్వ నమోదు చేయించుకున్న కార్యకర్త ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి 2లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని వారి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పిన విధంగా కందుకూరు ఎమ్మెల్యే కృషితో బాల మణికంఠ కుటుంబానికి ప్రమాద బీమా నగదును బ్యాంకు అకౌంట్లో జమ చేశారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాల మణికంఠ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తుందని అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను వారి కుటుంబానికి అండగా ఉండేందుకు ప్రయత్నిస్తుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ద్వారా కుటుంబంలో ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబం ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గతంలో 100 రూపాయలతో పార్టీ సభ్యత్వం తీసుకుంటే రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తించేలా చేశారని, కానీ 2024- 26వ సంవత్సరంలో పార్టీ సభ్యత్వం తీసుకున్న పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రమాద బీమాను 5లక్షల రూపాయలకు పెంచి వారి కుటుంబాన్ని మరింత భరోసా కల్పించారు. పార్టీ సభ్యత్వం ప్రారంభించిన నెల రోజుల్లోనే 50 లక్షల మంది కార్యకర్తలు సభ్యత్వం తీసుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా కందుకూరు నియోజకవర్గంలో కూడా సభ్యత్వ నమోదు ప్రక్రియ జోరుగా కొనసాగుతుందని ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి వెంకట సుధాకర్ మోదడుగు వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, ఉమామహేశ్వరరావు, కొత్త వెంకటేశ్వర్లు, కాకుమాని ప్రవీణ్, కృష్ణ, నారాయణ, మధు, వెంకటేశ్వర్లు, శివకుమార్, అవినాష్, నాగేశ్వరరావు సుబ్రహ్మణ్యం నరసింహం శ్రీనివాసులు బాలాజీ పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి



బోగోలు, మేజర్‌న్యూస్ : బోగోలు మండలం సముద్ర తీర ప్రాంత మత్స్యకారులు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ సురేష్‌బాబు పేర్కొన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాను భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో తహసిల్దార్ సురేష్ బాబు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేష్‌బాబు మాట్లాడుతూ.. తుఫాను, భారీ వర్షాల నేపథ్యంలో సముద్ర తీర ప్రాంతాల లోతట్టు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని, మత్స్యకారులను సముద్రంలో వేటకు వెళ్ళవద్దని తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలని, తుఫాను కారణంగా ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ అధికారులు సిద్ధంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## వాయుగుండంగా మారిన అల్పపీడనం



నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ప్రస్తుతం దక్షిణ చెన్నైకి వెయ్యి కిలోమీటర్లు కేంద్రీకృతమైన వాయుగుండం. వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారి తుఫానుగా మారే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అంచనా.. ఉదయం నుంచి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వర్షం మొదలైంది తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పూర్తిస్థాయిలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది జాలర్లు వేటకు వెళ్లరాదని ఆదేశాలు ఇచ్చారు. ఆధాని కృష్ణపట్నం పోర్టులో ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరిక తెలిపారు.

## నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో

# షార్ట్ ఫాల్ ఫైల్ క్లియరెన్స్ మేళా



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో షార్ట్ ఫాల్ ఫైల్స్ క్లియరెన్స్ మేళాను నవంబర్ 29 ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని 54 వార్డుల నందు 2019 నుండి భవన నిర్మాణ అనుమతుల మంజూరు కొరకు ఏపీడీపీఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ నందు భవన యజమానులు తమ పత్రములు పొందుపరిచి ఆన్లైన్ నందు ఫీజులు చెల్లించి (షార్ట్ ఫాల్ ఫైల్స్) ఇంకను అనుమతులు రాక అసంపూర్ణంగా ఉన్న మరియు డాక్యుమెంట్స్, ఫీజులు చెల్లించకుండా భవన నిర్మాణాలు చేయుచున్న భవన యజమానులు, లైసెన్స్ టెక్నికల్ సర్వేలు, ఇంజనీర్లు అందరూ పాల్గొని భవన నిర్మాణ అనుమతుల కొరకు గల డాక్యుమెంట్స్ ఫీజులు చెల్లించి ఈ మేళా ద్వారా అనుమతులు పొందగలరని కమిషనర్ తెలియజేశారు.

## 29న ఉదయగిరిలో జాబ్ మేళా

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 29న స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ కార్యాలయం, సీడాప్ ఆధ్వర్యంలో జాబ్మేళా కార్యక్రమం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నారాయణస్వామి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్మేళాలో కేవల్ గ్రూప్ అమేజాన్, ఎన్ఎస్ ఇన్వెస్టెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అమరరాజా బ్యాటరీస్ కంపెనీలు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. 10వ తరగతి నుంచి ఐటీఐ, డిప్లమో చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9177824585, 9491284199 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా సిద్దేశ్వర స్వామి గ్రామ మహోత్సవం



సైదాపురం, మేజర్‌న్యూస్ : సైదాపురం మండలంలోని మండల కేంద్రమైన శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వర స్వామి గ్రామ మహోత్సవం నాలుగవ కార్తీక సోమవారం కావడంతో కోనయందు భక్తులు అధిక సంఖ్యలో కోనంత కూడా కార్తీకదీపాలతో భక్తులు తమదైన శైలిలో మొక్కులు తీర్చుకుంటూ స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు సోమవారం సాయంత్రం సైదాపురం గ్రామంలో శ్రీ సిద్దేశ్వర స్వామి గ్రామ మహోత్సవం ఎంతో రంగ రంగ వైభవంగా జరుపుతూ ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా స్వచ్ఛంద వాలంటరీ వ్యవస్థ ద్వారా, పోలీసు ద్వారా ఆలయ కమిటీ సభ్యుల ద్వారా ఎవరికి ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఈ యొక్క మహోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.